కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఇదేనా ప్రజాపాలన?

- కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తల ధర్నా

కామారెడ్డి, జూలై 22:కాంగ్రెస్ సర్కారు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆశ కార్యకర్తలు సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయకుండా వంచిస్తున్నదని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు మండిపడ్డారు. ఆశ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టారని, అధికారం చేపట్టి ఏడు నెలలు దాటినా చేయడం లేదన్నారు. ప్రజా పాలన పేరు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం రూ.18 వేలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

'ప్రజావాణి'కి 91 ఫిర్యాదులు

కంఠేశ్వర్,జూలై 22 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గతంలో కన్నా తక్కువగా అర్జీలు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతోపాటు అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీవో సాయాగౌడ్‌కు విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు.

దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని..

నగరంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దుబ్బ స్కూల్‌లో మొత్తం 463 మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులతోపాటు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినులు, మహిళా టీచర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మార్చాలని, మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యత్వం కల్పించాలని, ముదిరాజ్ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.

న్యాయమైన పురుగుమందులు, విత్తనాలే విక్రయించాలి

- కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సమావేశంలో మాట్లాడుతున్న కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, జూలై 22 : రైతులకు నాణ్యమైన పురుగుల మందులు, విత్తనాలను అందజేయాలని కలెక్టర్ ఆశీష్ స్వంగాన్ ఎరువుల దుకాణాల డీలర్లకు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల దుకాణాల డీలర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ (2022-23) పూర్తి చేసిన 40 మంది డీలర్లకు కలెక్టర్ సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. శ్రావణికు గోల్డ్ సర్టిఫికెట్, నర్సింహులుకు సిల్వర్, వెంకట్‌రెడ్డి బ్రాంజ్ సర్టిఫికెట్ వచ్చాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఫెసిలిటేటర్ నరేంద్ర, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, బీటీఎం నవీన్‌కుమార్, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు లారీ చోరీ ఘటనలో నిందితుడి అరెస్ట్

వినాయక్‌నగర్, జూలై 22 : జిల్లాకేంద్రం నుంచి పసుపులోడ్‌తో బయల్దేరిన లారీని దొంగిలించిన కేసులో ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు వెల్లడించారు. నవీపేట్ మండలంలోని సుభాష్‌నగర్‌కు చెందిన షేక్ తౌఫిక్ అలీని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. నిందితుడి నుంచి రూ.30 లక్షల విలువ చేసే పసుపుతో పాటు లారీని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ కేసులో మిగతా నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

టీయూ పీజీ 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

డిచ్‌పల్లి, జూలై 22 : టీయూ పరిధిలో పీజీ ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఎస్సీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం 4వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 6 నుంచి 16వ తేదీ వరకు కొనసాగుతాయని, మరిన్ని వివరాల కోసం టీయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

'చలో ఢిల్లీకి తరలిరావాలి'

ఖలీల్‌వాడి, జూలై 22 : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం చలో ఢిల్లీకి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు బీఎన్ రమేశ్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఆగస్టు 10న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి మాదిగ ఉపకులాలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి గంధమాల నాగభూషణ్, జిల్లా అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ప్రచారకార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లను ఇప్పించాలని రైతుల వేడుకోలు

డిచ్‌పల్లి, జూలై 22 : ఇందల్వాయి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 25 రోజులు గడుస్తున్నా అధికారులు ఇవ్వడం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రెండు మూడు రోజుల్లోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చేవని, ప్రస్తుతం 25 రోజులు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. ప్రతిరోజూ ట్రాన్స్‌కో అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ అందజేయాలని లేదా మరమ్మతులు చేయాలని కోరారు

కళ్యాణి ప్రాజెక్ట్ గేట్ల ఎత్తివేత

కళ్యాణి ప్రాజెక్ట్ రెండు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

రెండు గేట్ల ద్వారా 450 క్యూసెక్కుల నీటి విడుదల

ఎల్లారెడ్డి, జూలై 22: కళ్యాణి ప్రాజెక్ట్ రెండు గేట్లను సోమవారం ఇరిగేషన్ అధికారులు ఎత్తివేశారు. రెండు రేడియల్ గేట్ల ద్వారా 450 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నారు. 200 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి మళ్లించారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్ నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకుంది. ఎగువ ప్రాంతంలోని కళ్యాణి, తిమ్మారెడ్డి తాటివాని మత్తడి, భవానీ పేట్ గ్రామాల అటవీ ప్రాంతాల నుంచి ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకున్న తర్వాత 650 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండడం, అంతే నీటిని దిగువకు వదలడంతోపాటు నీటిని మళ్లిస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 409.50 మీటర్లు కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 408.50 మీటర్ల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పోచారం ప్రాజెక్టులోకి వరద

నాగిరెడ్డిపేట, జూలై22: ఎగువ ప్రాంతంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి సోమవారం 6.6 ఫీట్ల వరద నీరు చేరినట్లు నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1464 ఎంసీఎఫ్‌టీ(1.82 టీఎంసీలు) కాగా ప్రధాన కాలువ గేట్ల వద్ద 20.6 అడుగులకు సోమవారం 6.6 అడుగులకు చేరినట్లు తెలిపారు. ఎగువప్రాంతంలోని లింగంపేట పెద్దవాగు ద్వారా 2767 క్యూసెక్కుల వరద వచ్చి ప్రాజెక్టులోకి చేరుతున్నట్లు పేర్కొన్నారు.

వర్షానికి కూలిన ఇండ్లు

లచ్చన్ గ్రామంలో కూలిన ఇల్లు

మద్నూర్/ చందూర్/ నవీపేట/ జూలై 22: రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయి. మద్నూర్ మండలంలోని లచ్చన్ గ్రామంలో చాందుకు చెందిన ఇల్లు కూలిపోయింది. చందూర్ మండలకేంద్రంలో హైమద్‌పాషా ఇంటి పైకప్పు కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నవీపేటలో నాలుగు ఇండ్లు కూలిపోయినట్లు తహసీల్దార్ నారాయణ తెలిపారు. ఫత్తేనగర్, దర్యాపూర్ గ్రామాలకు చెందిన గంగామణి, పుష్పకు చెందిన ఇండ్లు స్వల్పంగా కూలినట్లు చెప్పారు. నవీపేటకు చెందిన గజ్జవ్వ, ఫత్తేనగర్‌కు చెందిన అబ్దుల్ రషీద్‌కు చెందిన నివాసపు ఇండ్లు పూర్తిగా కూలినట్లు చెప్పారు. బాధితులకు ఒక్కొక్కరికి రూ. 3200 మంజూరైనట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి రాంపూర్ రైల్వేగేటు మూసివేత

నవీపేట, జూలై 22: మండల కేంద్రంలోని ధర్యాపూర్ వద్ద రాంపూర్ రైల్వేగేటు నేటి (మంగళవారం) నుంచి ఈ నెల 25వరకు మూసివేస్తున్నట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్లు తహసీల్దార్ నారాయణ సోమవారం తెలిపారు. రైలు పట్టాల మరమ్మతుల నేపథ్యంలో మూడు రోజులపాటు మూసి వేయనున్నామని, ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

జిల్లాలో మరో రెండు రోజులు వర్షాలు

- జిల్లావ్యాప్తంగా 16.6 మి.మీ వర్షపాతం నమోదు

ఖలీల్‌వాడి, జూలై 22 : నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని జిల్లా వాతావరణ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 24 గంటల్లో 16.6 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. వర్ని మండలంలో అత్యధికంగా 53.1 మి.మీ. కోటగిరిలో 40.8, పొతంగల్‌లో 34.5, ముప్కాల్‌లో 5.1, భీంగల్‌లో అత్యల్పంగా 1.6 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద

నిజాంసాగర్, జూలై 22: మండలంలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారి ఏఈ శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండురోజులుగా ప్రాజెక్టు ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్‌లోకి 785 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405.00 అడుగులకు గాను ప్రస్తుతం 1387.72 అడుగులు ఉన్నదని తెలిపారు.

ఎస్సారెస్పీలోకి 20023క్యూసెక్కుల వరద

మోర్తాడ్, జూలై 22: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం 20023 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5టీఎంసీలు) కాగా, సోమవారం ప్రాజెక్ట్‌లో 1068.60అడుగులు(21.029 టీఎంసీల) నీటినిల్వ ఉన్నది. ప్రాజెక్ట్ నుంచి 518 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది. సరస్వతీ కాలువకు 10క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 277క్యూసెక్కుల నీరు ఆవిరవుతున్నట్లు అధికారులు తెలిపారు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ | SVC లక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
తారకరామ - కాచిగూడ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ - అమీర్‌పేట్ | ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN SHIVA GANGA శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ | PVR పీవిఆర్ - మూసారంబాగ్ | ASIAN లక్ష్మీసరసింహ - మియాపూర్
ASIAN SREE VENKATESHWARA పీసీఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ASIAN & RADHIKA ఏషియన్‌రాధిక - కాప్రా | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
జెపి ఎ/సి - చందానగర్ | PVR ఎస్ఎ ఎ/సి - మల్లాపూర్ | INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ
ASIAN Shah Complexes షా కాంప్లెక్స్ - చింతల్ | Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
ASIAN cine పీసీఆర్ - ఆర్.సి.పురం | Cinepolis CCPL - మల్కాజ్‌గిరి | AMR ఎఎంఆర్ - మౌలాలి
ఎం.జె.ఆర్ - నారపల్లి | Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
ASIAN PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | Cinepolis సుధ ఎ/సి - శాలిబండ | MOVIETIME స్క్రీమాల్ - సనత్‌మాల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ | ASIAN SREE పీసీ స్క్వేర్ - ఉప్పల్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | GPK జిపిఆర్ - కూకట్‌పల్లి
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | SVC ఈశ్వర్ - అత్తాపూర్
మెగా ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ | SVC సంగీత - ఆర్.సి.పురం
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
విజేత 70 ఎ/సి - బోరబండ | సాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి
వైజయంతి ఎ/సి - నాచారం | శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్ | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్
సాయిరంగ ఎ/సి - మియపూర్ | జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సాయిపూజా ఎ/సి - సూరారం | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ | శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీరమణ 70 - అంబర్‌పేట | GLOBAL CINEMAS LLP
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డీ)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట్ 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.05,1.05,3.45,7.15,10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.50,1.15,3.30,7.00,10.30
పీసీఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,12.30,3.55,7.20,10.45PM
శివగంగ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30PM
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.15,6.00,9.15PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.15,1.05,3.50,7.35,10.40PM
రాధిక ఎ/సి - కాప్రా 10.05,1.05,4.25,7.35,10.55
జెపి సినిమా ఎ/సి - చందానగర్ 10.00,1.05,4.20,7.25,10.45PM
షా కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 11.00,2.45,6.15,9.45PM
పీసీఆర్ - ఆర్.సి.పురం 10.20,12.30,3.55,7.20,10.45
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.20,12.55,4.10,7.20,10.40PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,10.30PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డీ) 12.15,7.05,10.50
పెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 2డీ) 11.00,6.30,10.15 (హిందీ 2డీ) 2.45PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డీ) 10.05,7.25,11.00 (హిందీ 2డీ) 1.50PM
నెక్స్ట్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డీ) 11.30,3.15,7.00,10.45 (తెలుగు 2డీ) 10.00AM (హిందీ 2డీ) 1.45
నెక్స్ట్ గలేరియా - పంజాగుట్ట (తెలుగు 3డీ) 10.00,1.45,6.20,10.05 (హిందీ 2డీ) 4.30PM
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
సర్తక్కి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ (తెలుగు 3డీ) 11.30,3.00,10.00
పీవిఆర్ - ఎర్రమంజిల్ (4డీ)(తెలుగు) (తెలుగు 3డీ) 11.25,3.10,6.55,10.40 (హిందీ 2డీ) 10.00PM
పీవిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డీ) 11.15,3.00,6.45 10.30 (హిందీ 2డీ) 10.00PM
ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.10,4.20,10.45
ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డీ) 10.20,7.05,10.50 (హిందీ 2డీ) 4.10PM
ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డీ) 10.20,7.05,10.50
పీవిఆర్ ఎస్ఎ ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డీ) 11.00,2.45,6.30,10.15
లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.00,11.15 (హిందీ 3డీ) 7.40
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డీ) 10.00,4.15 (హిందీ 2డీ) 7.10
డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ (తెలుగు 3డీ) 10.00,4.15,11.05 (హిందీ 2డీ) 12.40PM, 2D 7.30
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ (తెలుగు 3డీ) 10.00,4.15,11.05 (తెలుగు 2డీ) 7.30 (హిందీ 2డీ) 12.40 (హిందీ 3డీ) 7.00PM
సుధ ఎ/సి- శాలిబండ (తెలుగు 3డీ) 10.00,4.10 (హిందీ 2డీ) 12.35,7.25 (హిందీ 3డీ) 11.00PM
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 2డీ) 11.40,3.20,6.30,10.15
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ (తెలుగు 2డీ) 11.40,3.20,6.30,10.15
మీరజ్ సినిమాస్ - చందానగర్ (తెలుగు 2డీ) 11.40,3.20,7.00,10.40
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 2డీ) 11.30,3.10,6.50,10.30
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజా ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
లక్ష్మీసరసింహ - మియాపూర్ (తెలుగు 2డీ) 11.20,3.00,6.40,10.20
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డీ) 11.00,6.35 (హిందీ 2డీ) 10.20PM
జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డీ) 11.15,3.00,6.45,10.30 (హిందీ 2డీ) 10.30,9.50PM
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డీ) 11.00,6.25 (హిందీ 2డీ) 2.40,10.10PM
సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ (తెలుగు 2డీ) 10.45,6.15 (హిందీ 2డీ) 2.30,10.00PM
అశోక మాల్ - వై.జంక్షన్ (తెలుగు 2డీ) 11.00,2.40,6.25,10.10
ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,10.45PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,2.30,4.00,6.00,9.30
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.00,2.00,4.00,7.00,10.30
స్క్రీమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,9.00
సీపీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.05,4.30,7.10,10.35PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.00,2.35,6.10,9.50PM
టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 9.15,12.35,4.00,7.25,10.50PM
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45PM
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.30,12.15,3.45,7.15,10.45PM
అపర్ణ సినీమాస్ ఎ/సి - నల్లగండ్ల 12.30,4.40,5.30,7.359.00,11.10
GLOBAL CINEMAS LLP

సుదర్శన్ టికెట్ ధర 175/-, 110/-, 55/- 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.30,6.00,9.45

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.55,3.25,7.15
ASIAN పీసీఫ్లానెట్ - కొంపల్లి 1.15,7.25,10.35
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10,10.40
ASIAN సీపీస్క్వేర్ - ఉప్పల్ 1.10,4.25,7.20,10.35
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 1.30,7.40
జెపి - చందానగర్ 1.15,4.20,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
పీసీఆర్ - ఆర్.సి.పురం 1.30,4.15,7.40,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.15,7.25,10.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.50,7.40PM
ఎఎఎ - అమీర్‌పేట్ 3.50,7.15,10.10
ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,11.00PM
నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 1.15